ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 06.08.2024 సమయం 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ అభివృద్ధికి మరిన్ని నిధుల కేటాయింపులు జరపాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి - రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
   ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద - అర్హులైన లబ్దిదారులకు వచ్చే ఐదేళ్లలో ఇళ్ల స్థలాలు అందజేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.
2. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో కోటా విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని , బీఆర్ఎస్ పార్టీ - రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.
3. ప్రొఫెసర్ కె. జయశంకర్ ప్రజాకవి గద్దర్, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ కు తెలంగాణ ప్రజలు ఈరోజు ఘనంగా నివాళులర్పించారు.

**KISHAN REDDY – MP LADS:**

సికింద్రాబాద్, బౌద్ధనగర్ డివిజన్‌లోని పార్సిగుట్టలో – ఎంపీల స్థానిక అభివృద్ధి నిధులు లాడ్స్ తో నిర్మించిన రెండంతస్తుల కమ్యూనిటీ హాల్‌ను కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... ఈనెల 15 తర్వాత హైదరాబాద్ అభివృద్ధిపై దిశా పర్యవేక్షక సంఘం సమావేశం నిర్వహిస్తామ ని చెప్పా రు. హైదరాబాద్‌లో మౌలిక వసతుల కోసం సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి మరిన్ని కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. బస్తీల్లో - రోడ్లు, తాగునీరు, పార్కుల అభివృద్ధి, డ్రైనేజీల ఆధునీకరణ

ఎంతైనా అవసరమని పునరుద్ఘాటించారు. విద్య, రైల్వేలు, వాటర్ వర్క్స్ జీహెచ్ఎంసీ పరిధిలో పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**MSL/PTC**

**HOUSING:**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్దిదారులకు వచ్చే ఐదేళ్లలో ఇళ్ల స్థలాలు అందజేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈరోజు హుజూర్‌నగర్ పట్టణంలోని రామస్వామి గుట్టలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను మంత్రి పరిశీలించారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 22 వేల కోట్ల రూపాయలతో 3 వేల 5 వందల ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని కూడా తెలిపారు.

**PTC, SRPT**

**PONNAM – HANDLOOMS:**

చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవస రం ఎంతైనా ఉందని రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గంగా , యమున, సరస్వతి పే రిట - సిరిసిల్లకు చెందిన చేనేత కార్మికుడు నేసిన చీరను మంత్రి ఆవిష్కరించి , నేత కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రేపు చేనేత దినోత్సవం సందర్భంగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల కోసం చేనేతను ప్రోత్సహించాలని మంత్రి కోరారు.

**MSL**

**BRS-PRAVEEN KUMAR:**

రిజర్వేషన్ కోటా విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని , నిరుద్యోగుల హక్కులను కాపాడాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లో జరిగిన

విలేకరుల సమావేశంలో పార్టీ నాయకుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం - రిజర్వేషన్ నిబంధనలను సక్రమంగా పాటించడం లేద ని ఆరోపించా రు. గ్రూప్-1 కింద నియామకాలకు సంబంధించిన జిఓ నెం 29ని ప్రస్తావిస్తూ... ఈ ప్రక్రియలో సామాజిక న్యాయం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతి దశలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని , రాజ్యాంగం - బలహీన వర్గాలకు రక్షణ కల్పిస్తోందన్నారు. గ్రూప్ 1 , గ్రూప్ 2 పరీక్షలకు ప్రభుత్వం ఓపెన్ కోటా, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ, ఇతర కులాల్లోని పేదలకు కోటా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**MSL**

**PANCHAYAT RAJ:**

నిన్న ప్రారంభమైన స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 9 వేల 164 కిలో మీటర్ల మేర రోడ్లు శుభ్రం చేసినట్లు పంచాయత్ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమం కింద 6 వేల 135 కిలోమీటర్ల డ్రైనేజీ కాల్వలను శుద్ధి చేశామని , 8 లక్షలకు పైగా మొక్కలు నాటామని సీతక్క తెలిపారు. 10 వేల 8 వందల గ్రామ పంచాయతీలు, 14 వేల పాఠశాలలు పాలుపంచుకున్నాయని, 20 వేల ప్రభుత్వ కార్యాలయాలు ఈ కార్యక్రమాలను చేపట్టాయని మంత్రి తెలిపారు. తొలిరోజు న - స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం విజయవంతమైందని, వ్యక్తిగత మరుగుదొడ్లు లేని 40 వేల 8 వందల ఇళ్లను గుర్తించామని మంత్రి తెలిపారు.

**MSL**

**ADD PANCHAYAT RAJ:**

సీజనల్ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులను అరికట్టేందుకు సంబంధించిన లక్ష్యాలను చేరుకోవడానికి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు. జిల్లాలో డెంగ్యూ జ్వరాలు ప్రబల కుండా అరికట్టడం పట్ల సంతృప్తి వ్యక్తం చే స్తూ ఆయన, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను

కోరారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నిర్మల్ జిల్లా సోమవారంపేట బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛదనం-పచ్చదనంలో పాల్గొనాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వినియోగం , పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కింద - ఖానగర్తి, నిజామాబాద్ గ్రామాల్లో నీటి వనరులను పరిశీలించారు. ముంపు ప్రాంతాలు , తాగునీటి క్లోరినేషన్‌పై అధికారులు దృష్టి సారించాలని కోరారు.

PTCMS – RR/NIRMAL/SIRCILLA

**RS-MINIMUM BALANCE:**

పీఎం జన్‌ధన్ ఖాతాలు , కనీస నగదు నిల్వ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలకు కనీస నగదు నిల్వ అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కనీస నగదు నిల్వ నిర్వహించనందుకు ఖాతాదారుల నుంచి వివిధ బ్యాంకులు వసూలు చేసిన ఛార్జీలపై రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఆర్థిక మోసాలను ప్రభుత్వం ఎంత మాత్రం సహించబోదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఆర్థిక మోసాలను తగ్గించడానికి బ్యాంకులు , ఆర్‌బిఐ తీసుకుంటున్న వివిధ చర్యలను కూడా ఆయన వివరించారు.

**NSD**

**TRIBUTES:**

ఈరోజు ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్రను కొనియాడారు. ప్రజాప్రతినిధులు , ఉన్నతాధికారులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు

నిర్వహించి, ప్రజలు, నాయకులు, ఉన్నతాధికారులు ప్రొఫెసర్ జయశంకర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రు లు కె.తారక రామారావు , హరీష్ రావు జయశంకర్ కు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రానికి కృషి చేసిన మరో ఇద్దరు ప్రముఖులు - విప్లవకారుడు, ప్రజాకవి - గద్దర్, కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్‌ల వర్ధంతి సందర్భంగా కూడా తెలంగాణ ప్రజలు నివాళులర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దర్‌కు నివాళులర్పిస్తూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. గద్దర్ తన జీవితాంతం ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేశారని , తన పాటలను తూటాల్లా పేల్చిన ప్రజాకవి గద్దర్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి దివంగత సుష్మాస్వరాజ్‌కు నివాళులర్పిస్తూ... తెలంగాణ ప్రజలకు ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమానికి మద్దతుగా పార్లమెంట్‌లో సుష్మాస్వరాజ్ కీలకపాత్ర పోషించారన్నారు. ముగ్గురు నేతల సేవలను స్మరించుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు.

**DESK**

**RIVERS:**

గత కొన్ని రోజులుగా పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా , గోదావరి నదుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలంలో గోదావరి నది 32 అడుగుల మేర ప్రవహిస్తుండడంతో అధికారులు 5.25 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. కిన్నెరసాని జలాశయం వద్ద నీటి మట్టం 402 అడుగులు కాగా , పూర్తి జలాశయం మట్టం 407 అడుగులు. తాలిపేరులో 72 మీటర్లకు నీటిమట్టం చేరుకోగా, దీని పూర్తి సామర్థ్యం 74 మీటర్లు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు 20 గేట్లను ఐదు అడుగుల మేర తెరిచిన అధికారులు 1.2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

**MSL/PTC, NLG**

**WEATHER:**

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు, రేపు భారీ వర్షాలు, ఎల్లుండి తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురవవచ్చని వాతావరణ శాఖ తెలియజేసింది. రాబోయే మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయవచ్చని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురవ వచ్చని తెలిపింది.

MSL

**JAISHANKAR**

బంగ్లాదేశ్ లోని అస్థిర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారత్ ఆ దేశంలో నివసిస్తున్న భారతీయులతో దౌత్యపరమైన మార్గాల ద్వారా సంప్రదింపులు జరుపుతోంది. 9 వేల మంది విద్యార్థులతో సహా మొత్తం 19 వేల మంది భారతీయులు ప్రస్తుతం బంగ్లాదేశ్ లో నివసిస్తున్నారు.

**NSD**

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 6th August, 2024**

**MSL: BSR.** **PAGE NO: 01**

**TRIBUTES**:

State Governor Jishnu Dev Varma led the people of Telangana in paying rich tributes to Prof. K. Jayashankar on the occasion of his birth anniversary today. He praised the role that he played in achieving the Statehood to Telangana. People, public representatives and senior officials paid tributes to Prof Jayashnkar. Special programmes have been held across the state where people, leaders and senior officials paid tributes to Prof Jaya Shankar. Former Minister K Taraka Ramararao and Harisha Rao paid him tributes in a programme held in Delhi in his memory. They recalled how he supported the movement for separate statehood for Telangana and how he contributed for convincing 36 political parties for the same. People of Telangana also paid homage to two more renowned personalities who contributed to the state, revolutionist and people’s poet, Gaddar and former Union Minister Sushma Swaraj on their death anniversary today.

Chief Minister Revanth Reddy paid homage to Gaddar and recalled his services tow3ards separate Telangana state. He said Gaddar strived to create